

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట


గురువారం 19 సెప్టెంబర్ 2024


# కుల గణన తర్వాతనే...
# గ్రామ పంచాయితీ ఎన్నికలు

- ఓటరు జాబితాకు సహకరించాలి.
- ఓటరు జాబితాపై సలహాలు, సూచనల స్వీకరణ.
- డ్రాఫ్ట్ ఓటరు జాబితాను రాజకీయ పార్టీల పరిశీలన.
- ఈ నెల 21 వరకు సెక్రటరీలకు సలహాలు, సూచనలు తెలుపాలి.
- ఈ నెల 28 న చివరి ఓటరు జాబితా.





**జిల్లా కలెక్టరు ఏం.మనుచౌదరి**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీ ఓటర్ జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం. మన చౌదరి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల ఓటర్ జాబితా తయారీపై చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జిల్లాలోని 491 గ్రామపంచాయతీల డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించడం జరిగిందని అన్నారు. చివరి ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా సమర్థవంతంగా తయారు చేసేందుకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రాజకీయ పార్టీలు పరిశీలించి ఈనెల 21 వరకు సలహాలు, సూచనలు గ్రామపంచాయతీ సెక్రటరీలకు గాని, ఎంపీడీవో కార్యాలయంలో గాని అందించాలని కోరారు. మండల స్థాయిలో నేడు పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో మండల స్థాయిలో సమావేశం నిర్వహించి వివరించడం జరుగుతుందని అన్నారు. స్వీకరించిన సూచనలు, సలహాలను పరిశీలించి ఈనెల 28 న చివరి ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం నుండి నారాయణరావుపేట మండలంలోకి మారిన 15 గ్రామపంచాయతీలు మరియు 8 పునరావాస కాలనీల గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుండి సవరణ రాగానే



వాటికి కూడా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ జారీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఒక కుటుంబానికి చెందిన ఓటర్లను ఒకే పోలింగ్ బూత్ పరిధిలో ఉండేలా చూడాలని, 500 మంది ఓటర్లకు మించకుండా ఒక పోలింగ్ బూత్ లో ఓటర్లు ఉండేలా చూడాలని, కులగనన నిర్వహించి రిజర్వేషన్లను గుర్తించిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగర్వాల్, జిల్లా పంచాయతీ అధికారి దేవకిదేవి, జెడ్పి సీఈవో రమేష్, డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు.

## యాసంగికి నీటి గోస
# లేకుండా చూడాలి

- ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేయాలి.
- ప్రధాన, ఉప కాలువలను పూర్తి చేయాలి.
- నీటి పారుదల అధికారులతో సమీక్ష సమావేశం.

**: ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



దుబ్బాక, మేజర్ న్యూస్ : యాసంగి పంటలకు దుబ్బాక నియోజకవర్గం లో సాగునీటి గోస లేకుండా చర్యలు తీసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.. హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు కాటకాల మూలంగా దుబ్బాక నియోజకవర్గం లో రైతుల జీవితాలు ఆగమయ్యాయని, ప్రతి ఎకరాకు సాగునీరు అందించి బీడు భూములను సస్యశ్యామలం చేయడానికే నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందన్నారు. నేడు ప్రాజెక్టు ల్లో నిండా నీళ్లు ఉన్నాయని, వాటిని ప్రతి ఎకరాకు అందించేలా ప్రధాన, ఉప కాలువలను పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు.. తాను ఎమ్మెల్యే గా గెలిచిన కొద్ది రోజుల్లోనే నియోజకవర్గం లోని కాలువలు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలని కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.. శంకరంపేట కాలువకు సంబంధించి అహ్మద్ షా పూర్, ఇబ్రాహీంపూర్, వల్లూరు వద్ద అటవీ నుండి వెళ్లే కాలువ నిర్మాణం కోసం అటవీ శాఖ వారు సహకరించాలని కోరారు..ప్రధాన కాలువలు, ఉప కాలువల కోసం పలు ప్రాంతాల్లో రైతులు అడ్డుకుంటున్నారని, సాటి రైతులకు సాగునీటి సౌకర్యం కోసం సహకరించాలని కోరారు.

ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, పెద్దలు, రైతులు కాలువ నిర్మాణం జరిగేలా చూడాలని కోరారు.. చాలా గ్రామాల్లో పాత పరిహారం కోసం రైతులు ఒప్పుకోవడం లేదని, చెక్కులు తీసుకోవడం లేదని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ప్రస్తుతం ఉన్న పరిహారం అందేలా చూడాలన్నారు. ఉప కాలువలకు భూసేకరణ కోసం రెవిన్యూ అధికారులు యుద్ధప్రాతిపాధికన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన కాలువలు పూర్తి అయినప్పటికీ ఉప కాలువలు నిర్మించకుంటే చెరువు కుంటల్లోకి, పొలం లోకి సాగునీళు అందించే అవకాశం ఉండదన్నారు..కాలువల నిర్మాణం కు తీసుకోవాల్సిన చర్యల గురుంచి అధికారులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమం లో డిఇ లు బుచ్చయ్య, జీవన్, నరేష్, బాలకృష్ణ, ఏఇ లు ప్రసాద్, ప్రదీప్ రెడ్డి, ప్రకాష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు..

# అసెంబ్లీ స్పీకర్‌ని మర్యాదపూర్వకంగా
## కలిసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.బుధవారం మెదక్ జిల్లా కుల్చారం మండలం రంగంపేట శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి ఆశ్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సందర్శించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.స్వామి చాతుర్మసా దీక్ష సందర్భంగా ఆశ్రమంలో పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా స్పీకర్ ప్రసాద్ ప్రత్యేక పూజల్లో పాల్గొనడానికి స్పీకర్ విచ్చేయగా అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి ఉన్నారు



## బిజెపి నేత తన్వీందర్ సింగ్ దిష్టిబొమ్మను చెప్పుతో కొట్టిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



హియత్ నగర్ ,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పై బిజెపి నేత తన్వీందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నారాయణగూడ చౌరస్తాలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు , ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ మొదటగా తన్మేందర్ సింగ్ దిష్టిబొమ్మను చెప్పుతో కొట్టారు. అనంతరం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేసి మాట్లాడారు.. బిజెపి నాయకులు వెంటనే రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన తన్వీందర్ సింగ్ పై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టాలని కోరారు. దేశంలో సమస్యలతో ప్రజలు అల్లాడిపోతుంటే ,బిజెపి నాయకులు మాత్రం ప్రతిపక్ష నేతలపై అవాకులు చవాకులు పేరడం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అని ఎద్దేవా చేశారు. భావి ప్రధానిగా రాహుల్ గాంధీకి నరేంద్ర మోడీ వైఫల్యంతో మార్గం సుగమమైన నేపథ్యంలో, తట్టుకోలేక వారు వక్రబుద్ధిని చూపిస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ పై రానున్న రోజుల్లో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే బిజెపి నేతలు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన ఎన్ఎస్యుఐ విద్యార్థి నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మి గణపతి ఆలయ అన్నదాన ట్రస్ట్‌కు లక్షా ముప్పై ఐదు వేల తొమ్మిది వందల తొంబై తొమ్మిది రూపాయల విరాళం

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్, కానాజీ గూడా లో గల మరకత శ్రీ లక్ష్మి గణపతి ఆలయం అన్నదాన ట్రస్టు కు గీతా ప్రియ వెంకట్రావు లు 1,35,999/-లక్షా ముప్పై ఐదు వేల, తొమ్మిది వందల తొంబై తొమ్మిది రూపాయలు విరాళాంగా చెక్కు రూపంలో బుధవారం ఆలయ వ్యవస్థపాకులు డాక్టర్ మొతకూరు సత్యనారాయణ శాస్త్రికి అందజేశారు.ఐ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం కానాజీ గూడ లో శుభ బుధవారం స్వామివారికి సుప్రభాత సేవ, 32 ఔషధీకృత ద్రవ్యాధులతో విశేష అభిషేకం , లక్ష్మీ గణపతి మహాలక్ష్మి , మూల మంత్ర హవనం, మృత్యుంజయ చండీ హెూమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి విఘ్నాలు లేకుండా ఘనంగా నిర్వహించి నందుకు భక్తుల సహాయం ఎంతో సంతృప్తి ఇచ్చినది అని పాత్రికేయ మిత్రులకు కూడా కృతజ్ఞతలు తెలియపరిచారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, జంట నగరాలలో నిత్య అన్న ప్రసాద వితరణ చేస్తున్న ఏకైక ఆలయం శ్రీ మరకత శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం, కానాజీ గూడ



మిలటరీ డైరీ ఫార్మ్ రోడ్ అని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీలు ఆరంజ్యోతి, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ బొడ్రాయిని తొలగించిన వ్యక్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : మాతంగి హనుమయ్య



హైదరాబాద్/మేజర్ న్యూస్ :అగ్రామం లోని న్నివర్గాలు పూజించే బొడ్రాయి ని తొలగించిన కాంట్రాక్టర్, మాజీ సర్పంచ్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని అనాధలు వృద్ధుల సేవా సంఘం అధ్యక్షులు. మాతంగి హనుమయ్య డిమాండ్ చేశారు. నగరం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ ముసుగులో మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, కాంట్రాక్టర్, పృధ్వీదర్ రావు, మరి కొంత మంది కుట్ర పూరతంగా గ్రామ అధిష్టాన దేవతల బొడ్రాయి ని తొలగించా రని ఆయన వెల్లడించారు. కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మండల్, లక్ష్మిపురం గ్రామం లో జరిగిన రాజకీయ కోణం లో గ్రామానికి కీడు చెశారని మాతంగి ఆరోపించారు. గ్రామ బొడ్రాయి తొలగింపు విషయం లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, బట్టి విక్రమార్క , డిజిపి కి పిర్యాదు చేసినా వారెవ్వరు చర్యలు తీసుకున్న దాఖలు లేవని ని టూర్చారు. బొడ్రాయి తొలగింపు సాధారణ విషయం కాదని, దీనిపై రాష్ట్ర, జిల్లా యంత్రాంగం స్పందించక పోతే తాము చూస్తూ ఊరుకోమని ఆందోళన కార్యక్రమం చేపట్టక తప్పదని మాతంగి హెచ్చరించారు

## రికార్డ్ స్థాయిలో ఐకానిక్ ఫార్మ్స్ శ్రీ దివ్య గణేష్ లడ్డూ వేలం పాట



సోమాజిగూడ/మేజర్ న్యూస్: వినాయక చవితి నవరాత్రులలో భాగంగా ఐకానిక్ ఫార్మ్స్ అమీర్ పేట్ ఆఫీస్ లో శ్రీ దివ్య గణేష్ లడ్డూ వేలం పాట కార్యక్రమంలో, ఐకానిక్ ఫార్మ్స్ మేనేజింగ్ డైరెక్టర్స్ శ్రీనివాస్ గౌడ్, సుధీర్ కుమార్,మార్కెటింగ్ టీం, కస్టమర్స్, పాల్గొన్నారు, వేలం పాటను శ్రీమతి సంజనా గైక్వాడ్ స్వామివారి లడ్డూని ? 6,11,100/- సొంతం చేసుకున్నారు. ఐకానిక్ ఫార్మ్స్ మేనేజింగ్ డైరెక్టర్స్ శ్రీనివాస్ గౌడ్, సుధీర్ కుమార్,మార్కెటింగ్ టీం, కస్టమర్స్, ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలిపారు, శ్రీమతి సంజనా గైక్వాడ్ మాట్లాడుతూ, స్వామి వారి లడ్డూను స్వంతం చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం నిమర్జన కార్యక్రమంలో సంస్థకు చెందిన ఆలేరు ఐకానిక్ ఫార్మ్స్‌లో మేనేజింగ్ డైరెక్టర్స్ శ్రీనివాస్ గౌడ్ , సుధీర్ కుమార్, లడ్డూ వేలంపాట విజేత శ్రీమతి సంజనా గైక్వాడ్ మరియు మార్కెటింగ్ టీం కస్టమర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఐకానిక్ ఫార్మ్స్ మేనేజిమెంట్ ధన్యవాదాలు తెలిపారు.

## గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మను కలిసిన కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్



హైదరాబాద్,మేజర్ న్యూస్ :తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో కజకి స్తాన్ గౌరవ కాన్సుల్‌గా ఉన్న డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ ను హైదరాబాద్‌లోని రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం అలీ ఖాన్ ఇటీవల కజకిస్తాన్ రాజధాని అస్తానా అధికారిక పర్యటన అనంతరం జరిగింది. అస్తానాలో జరిగిన చర్చలను గవర్నర్‌కు వివరించారు. ముఖ్యంగా అస్తానా అంతర్జాతీయ విమానాశ్రయ మేనేజ్‌మెంట్ బోర్డు ఛైర్మన్ యూసఫ్ అల్‌జావ్దేర్, కజకిస్తాన్ రిపబ్లిక్ రవాణా విభాగ ఉప మంత్రి హిజ్ ఎక్స్‌లెన్సీ తల్గత్ లాస్తాయెవ్‌లతో చర్చలు జరిపారు. హైదరాబాద్ - అస్తానా మధ్య విమాన సర్వీసులు ప్రారంభించే అవకాశాలపై ఈ చర్చలు జరిగాయి. కజకిస్తాన్ అధికారులు ఈ విమాన సర్వీసులు ప్రారంభించడానికి ఆసక్తిగా ఉన్నారు. ఈ ఏడాది చివరలో హైదరాబాద్‌కు రానున్నట్లు తెలిపారు. జీఎంఆర్ విమానాశ్రయ అధికారులు, భారతీయ ఎయిర్‌లైన్ ఆపరేటర్లతో భేటీ చేసేందుకు ఈ పర్యటన ఉద్దేశించబడింది.కజకిస్తాన్ టూరిజం నేషనల్ కంపెనీ జేఎస్సీ మేనేజ్‌మెంట్ బోర్డు ఛైర్మన్ కైరాత్ సద్వకసోవ్‌తో జరిగిన సమావేశాన్ని కూడా వివరించారు. భారతదేశం, కజకిస్తాన్ మధ్య టూరిజాన్ని ప్రోత్సహించడానికి గల అవకాశాలను చర్చించారు. హైదరాబాద్‌లో కజకిస్తాన్ కాన్సులేట్ భాగస్వామ్యంతో పర్యాటక ప్రమోషన్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నారు. తద్వారా రెండు దేశాల మధ్య పర్యాటక సంబంధాలను బలోపేతం చేయడానికి సద్వాకాసోవ్ 2024 నవంబర్, డిసెంబర్ నెలలో హైదరాబాద్ సందర్శించనున్నారు. దీనివల్ల రెండు దేశాల మధ్య పర్యాటక సంబంధాలు మరింత బలపడతాయని భావిస్తున్నారు. కజకిస్తాన్ రిపబ్లిక్ వాణిజ్య, ఇంటిగ్రేషన్ ఉప మంత్రి హిజ్ ఎక్స్‌లెన్సీ కైరాత్ టోరెబాయెవ్‌తో తన సమావేశాన్ని వివరించారు. ఈ చర్చలలో భారత్, కజకిస్తాన్ మధ్య ఎగుమతి, దిగుమతి కార్యకలాపాలలో ప్రధానంగా ఔషధాలు, సమాచార సాంకేతికత రంగాల అభివృద్ధి అవకాశాలపై దృష్టి పెట్టారు. ఈ సమావేశం రవాణా, పర్యాటకం, వాణిజ్యంతో సహా పలు రంగాల్లో పెరుగుతున్న సహకారం, మెరుగైన ద్వైపాక్షిక సంబంధాలకు ఉన్న అవకాశాలను తెలియజేసింది.

## నిమ్స్ వైద్యులకు ఐసీఎంఆర్ గుర్తింపు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: కోవిడ్19' కష్టకాలంలో మూడేళ్ల పాటు శ్రమించి సేవలందించిన నిమ్స్ వైద్యులు ప్రత్యేక గుర్తింపు దక్కింది. నిమ్స్ వైద్యుల సేవల్ని ఐసీఎంఆర్ గుర్తించి ప్రశంసా పత్రాలతో పనితీరును కొనియాడింది. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ నవల్ చంద్ర, ప్రొఫెసర్ వైఎస్ఎన్ రాజు, ప్రొఫెసర్ సుబ్బలక్ష్మి, జుమనా హుస్సేన్, మైక్రో బయాలజీ విభాగానికి చెందిన ప్రో. ఉమాబాల, ప్రో. తేజా, పద్మజా, ఎమ్ వి ఎల్ఎన్ రామ్మోహన్ లు ఉన్నారు.కొవిడ్ సేవలను వేగంగా అందించేందుకు ఐసీఎంఆర్ సహకారంతో గాంధీ, ఎం.జి.ఎం ఈ.ఎస్.ఐ, ఆసుపత్రులను సమన్వయం చేసుకుంటూ కొవిడ్ రోగులకు అందించిన సేవలు, వసతులు, సౌకర్యాలపై ఎప్పటికప్పుడు నివేదికలను అందించింది. ఉద్యోగులకు డైరెక్టర్ట్ అభినందనలు ప్రశంసా పత్రాలు అందుకున్న వైద్యులను నిమ్స్ సంచాలకులు నగరి బీరప్ప గారు, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతివీర్ గారు, సీనియర్ వైద్యులు ప్రత్యేకంగా వారిని అభినందించారు.

## ఆల్వాల్‌లో ఎప్పటికప్పుడు బతకమ్మ పాండులో వ్యర్థాలను తొలగించిన పారిశుద్ధ్య సిబ్బంది



ఆల్వాల్, మేజర్ న్యూస్ : వినాయక చతుర్థి మొదలు నిర్వహించిన గణపతి నవరాతరోత్సవాల్లో భాగంగా వినాయకుడు నిత్యపూజలు అందుకొని 3 వ రోజునుండి నిమజ్జనానికి తరలివెళ్లడం ప్రారంభమైంది. ఆల్వాల్ కొత్త చెరువులో ఏర్పాటు చేసిన బతకమ్మా పాండు లో నిమజ్జనానికి జి. హెచ్. ఎమ్. సి., విద్యుత్, పోలీస్, పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో అన్ని ఏర్పాట్లను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించడం జరిగితుంది. బతకమ్మా పాండు లో నిమజ్జనం చేసిన వ్యర్థాలను పారిశుధ్య సిబ్బంది ఎప్పటికపోయూడు తొలగించడంతో శుభ్రంగా దర్శనమిస్తున్న బతకమ్మా పాండు.

## మహాగణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**-మాజీ వార్డు మెంబర్ పొడుగు అప్పారావు - శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ లడ్డూ వేలంపాటలో లడ్డూను దక్కించుకున్న పొడుగు అప్పారావు**





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహాగణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి అని కెపిహెచ్బి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ వార్డు మెంబర్ పొడుగు అప్పారావు అన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ పరిధిలోని రమ్య గ్రౌండ్ లో శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డు వేలం పాటలో అప్పారావు 99వేల 999 రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ దేవ దేవుడు మహా గణపతి స్వామి వారిని ప్రజలందరూ చల్లగా ఆయురారోగ్యాలతో ఉండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు.

# బోధన పరిశోధన నైపుణ్యాలను మెరుగుపరచుకోండి

## గీతం ఆర్థిక శాస్త్ర అధ్యాపకులకు ఇన్ చార్జి వీసీ ప్రొఫెసర్ గౌతమరావు సూచన





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: .గీతమ్ లో ఆర్థిక శాస్త్రం బోధిస్తున్న అధ్యాపకులు తమ బోధన ,పరిశోధన నైపుణ్యాలను మరింత మెరుగు పరచుకుని సమీప భవిష్యత్తులో మంచి ఫలితాల ను సాధించాలని గీతం ఉప కులపతి (ఇన్చార్జ్) ప్రొఫెసర్ వై.గౌతమరావు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్ స్ ఆధ్వర్యంలో 'బోధనా శాస్త్రం, పరిశోధనా నైపుణ్యాలను పెంచడం, ఎకనామెట్రిక్ విశ్లేషణలో ఆర్ యొక్క ఉపయోగం' అనే అంశంపై ఈనెల 18 నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్డీపీ)ను బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఎకనామెట్రిక్ విశ్లేషణలో ఆర్ యొక్క ఉపయోగం పై దృుష్టి సారించి బోధన, పరిశోధనలో అధ్యాపకుల నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. గీతం మూడు ప్రాంగణాలలోని ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు కలిసి పనిచేయాల్సిన అశ్యకతను ఈ సందర్భంగా వీసీ నొక్కి చెప్పారు. ఈ మూడు రోజుల ముఖాముఖి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని అధ్యాపకులను ఆయన ప్రోత్సహించారు. ఈ అధ్యాపక వికాస కార్యక్రమ ప్రభావం, అంతిమంగా అధ్యాపకుల బోధన, పరిశోధనా కార్యకలాపాలలో ఎంత మేరకు జ్ఞానాన్ని పొందుతారనే దానిపై ఆధారపడి ఉంటుందని ప్రొఫెసర్ గౌతమరావు అన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు సూచించారు. మూడు గీతం ప్రాంగణాలలో సాంఘిక శాస్త్ర సమస్యలను పరిష్కరించడానికి సంయుక్త సహకార ప్రయత్నాల అవసరాన్ని జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.సన్నీ జోష్, ప్రముఖంగా ప్రస్తావించారు. విద్యా ధోరణి లకు అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవడం పై దృుష్టి పెట్టాలని ఆయన అధ్యాపకులను కోరారు. రానున్న రెండు మూడేళ్ల లో అత్యుత్తను పరిశోధనా పత్రాలను ప్రచురించడంతో పాటు పరిశోధన కోసం పెద్ద మొత్తంలో నిధులను పొందే లక్ష్యంతో పరిశోధనా ఎజెండాను అభివృుద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మూడు రోజుల ఎఫ్ డీ పీకి బిట్స్ హైదరాబాద్ లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ. భీమేశ్వర్ రెడ్డి ప్రధాన వక్తగా వ్యవహరించనున్నారు. ఎకనామెట్రిక్స్ లో ఆర్ యొక్క వినియోగం ద్వారా ఈ ఎఫ్ డీ లో పాల్గొనేవారికి మార్గనిర్దేశనం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని జీఎస్ఏహెచ్ఎస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నెల్సన్ మండేలా షణ్ముగం సమన్వయం చేశారు. శుక్రవారం వరకు ఈ కార్యక్రమం కొనసాగనున్నది.

# జేఎన్టీయూ యూనివర్సిటీ ఉద్యోగి పరాంకుశం నారాయణరావు ఆకస్మిక మృతి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పరాంకుశం నారాయణరావు మంగళవారం తెల్లవారుజామున నగరంలోని అశోక్ నగర్ లోని తన ఇంటిలో గుండెపోటుతో మృుతి చెందారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో 1965 జన్మించిన నారాయణరావు ఉద్యోగరీత్యా హైదరాబాద్ లో స్థిరపడ్డాడు. బీఏ, బీఈడి తెలుగు పండిట్ ను పూర్తిచేసిన నారాయణరావు పలు పాఠశాలలో తెలుగు టీచర్ గా పని చేశారు. 1990 నుండి 2006 వరకు అశోక్ నగర్ లోని ఫాదర్ స్కూల్లో తెలుగు పండిట్ గా పనిచేశారు. 2006 నుండి 2009 ఎల్లంకి కాలేజ్ లో పనిచేశారు. తాను ఎక్కడ ఉద్యోగం నిర్వర్తించినా పాఠశాలలోని పిల్లలతో పాటు పలువురి మన్ననలను పొందటం ఆయన ప్రత్యేకత. నారాయణరావు తెలిసిన వారితో పాటు బంధువులలో పలువురికి సహాయపడే మనస్తత్వం గలవాడిగా పేరుపొందారు. నారాయణరావు ఆల్ ఇండియా రేడియోలో ఎన్నో కథనాలు, కవితలతో శ్రోతలను ఆకట్టుకున్నారు. పరాంకుశం నారాయణ రావు జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ లో జూనియర్ అసిస్టెంట్ గా 15 సంవత్సరాల నుండి విధులను నిర్వర్తిస్తున్నారు. అనతి కాలంలోనే నారాయణరావు యూనివర్సిటీలో పలువురి ప్రశంసలను పొందారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే నారాయణరావు మరణ వార్త విని జేఎన్టీయూ సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మరణ వార్తను పలువురు జీవించుకోలేకపోతున్నారు. అటూ తన స్వగ్రాుమమైన జక్కేపల్లి గ్రామంలోనూ.. యూనివర్సిటీలో విషాదఛాయలు అలుముకున్నాయి. అధ్యాపకులు, విద్యార్థులు నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నారాయణరావు దహన సంస్కరణ కార్యక్రమాలు శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపి రెడ్డి కాలనీలో జరుగుతాయని, గురువారం ఉదయం 9 గంటల నుండి అశోక్ నగర్ లోని తన నివాసం నుంచి ప్రారంభం అవుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# భక్తకోటి గణనాథుడికి భక్తిప్రపత్తులతో వీడ్కోలు..

## గంగమ్మ ఒడిలోకి చేరుకున్న గణనాథుడు

జీడిమెట్ల మేజర్ న్యూస్ : భక్తుల కొంగుబంగారమై తొమ్మిది రోజుల పాటు, నీరాజనాలందుకున్న పార్వతి తనయుడిని స్తుతిస్తూ గణపతిబప్పా మోరియా.. అంటూ భక్తకోటి గణనాథుడికి భక్తిప్రపత్తులతో వీడ్కోలు పలుకుతూ గంగమ్మ ఒడిలోకి సాగనంపారు. బుధవారం 130 డివిజన్ సుభాష్ నగర్ గణేష్ గ్రౌండ్ లోని వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నిమజ్జనం మహోత్సవ కార్యక్రమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ద్వారంపూడి నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లడ్డు వేలంపాటలో నిర్వహించగా రూ. 1.58.000 తేజరెడ్డి శోభ రెడ్డి కుమార్తె లికితరెడ్డి లడ్డున కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గర్ధస రాజశేఖర్ రావు, చంద్రశేఖర్ రావు, బుల్లెట్ శ్రీను, బెల్ట్ శ్రీను, బోనాల రాజు, శ్రీనివాస్ రాజు, రమణ, శివాజీ.మధు,



వెంకీ.షరీఫ్, నరేందర్, సురేష్, ఆనంద్, కార్తీక్, వేంక టేష్, కృష్ణ, సురేష్ గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



ఆల్వాల్ సర్కిల్,, వెంకటాపురం డివిజన్ లోని పలు కాలనీ లలో మల్కాజ్ గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి శశిధర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ సభితా అనిల్ కిషోర్ తో కల్సి సోమవారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆయా కాలనీల వినాయక మంటపాల నిర్వాహకులాటి పాటు బి. ఆర్. ఎస్. నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ రామ్ గణేష్ యూత్ గణనాథుడికి సంజయ్కుమార్ ప్రత్యేక పూజలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃసాహెబ్నగర్లోని శ్రీ రామ్ గణేష్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంజయ్కుమార్ను శాలువాతో సత్కరించారు. శ్రీ రామ్ గణేష్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని ఈ సందర్భంగా సంజయ్కుమార్ తెలిపారు. ఉత్సవ నిర్వాహకులు ముద్దగౌని జగన్గౌడ్ సంజయ్కుమార్ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

# గణనాథుడి ఆశీస్సులతో పజలంతా సుఖ శాంతులతో ఉండాలి

## స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్కుమార్

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురంలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో నిర్వహించిన గణనాథుడి నవరాత్రి ఉత్సవాలలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్కుమార్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారరు. ఆలయంలో ప్రతి సంవత్సరం స్వామి వారి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని ఈ సందర్భంగా సంజయ్కుమార్ తెలిపారు. స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బి. అశోక్కుమార్గౌడ్, వైస్ చైర్మన్ కంచి కృష్ణ మోహన్, ప్రవీణ్చౌదరి, శంకర్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శాతవాహననగర్ కాలనీలో వి4యు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్, సత్యసాగర్ కాలనీ అధ్యక్షులు వి ఆర్ కుమార్లు సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో విక్రమ్, మనీష్, రాహుల్, మనోహర్, రామక్రిష్ణ, సిహెచ్ చైతన్య, నాగరాజ్, శివ, అభి, రఫత్లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 30న పార్క్ హయత్ హెూటల్లో బెతెల్ వస్త్ర ప్రదర్శన



సోమాజిగూడ /మేజర్ న్యూస్: బుధవారం హైదరాబాద్లోని బంజారాహిల్స్లో నీ మార్ఫ మీడియా సెంటర్లో బెతెల్ ఎగ్జిబిషన్ తేది నీ వెల్లడించారు. గ్రాండ్ కర్టెన్ రైజర్ తేదీ ప్రకటన కార్యక్రమంలో నటి స్రవంతి చోకరోవు, నటి వేద్విక ఎగ్జిబిషన్ కి సంభదించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు వెల్లడించారు. బెతెల్ ఎగ్జిబిషన్స్–బెతేల్ ఎగ్జిబిషన్ ఈవెంట్ అనేది ఒక ప్రత్యేకమైన వస్త్రే ఎగ్జిబిషన్ అని, ఒక ఫ్యాషన్ డిజైనర్ షోకేస్, ఇది 30 సెప్టెంబర్ న హైదరాబాద్లో హోటల్ పార్క్ హయత్ బంజారాహిల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

# బోధన, పరిశోధనా నైపుణ్యాలను మెరుగుపరచుకోండి

## గీతం ఆర్థిక శాస్త్ర అధ్యాపకులకు ఇన్ చార్జి వీసీ ప్రొఫెసర్ గౌతమరావు సూచన






పటాన్ చెరు మేజర్ న్యూస్. బీ గీతమలో ఆర్థిక శాస్త్రం బోధిస్తున్న అధ్యాపకులు తమ బోధన, పరిశోధన నైపుణ్యాలను మరింత మెరుగు పరచుకుని సమీప భవిష్యత్తులో మంచి ఫలితాలను సాధించాలని గీతం ఉప కులపతి (ఇన్చార్జ్) ప్రొఫెసర్ వై.గౌతమరావు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్ స్ ఆధ్వర్యంలో 'బోధనా శాస్త్రం, పరిశోధనా నైపుణ్యాలను పెంచడం: ఎకనామెట్రిక్ విశ్లేషణలో ఆర్ యొక్క ఉపయోగం' అనే అంశంపై ఈనెల 18-20వ తేదీ వరకు నిర్వహించనున్న అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్ డీపీ) బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఎకనామెట్రిక్ విశ్లేషణలో ఆర్ యొక్క ఉపయోగంపై దృష్టి సారించి బోధన, పరిశోధనలో అధ్యాపకుల నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు.గీతం మూడు ప్రాంగణాలలోని ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు కలిసి పనిచేయాల్సిన అశ్యకతను ఈ సందర్భంగా వీసీ నొక్కి చెప్పారు. ఈ మూడు రోజుల ముఖాముఖి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని అధ్యాపకులను ఆయన ప్రోత్సహించారు. ఈ అధ్యాపక వికాస కార్యక్రమ ప్రభావం, అంతిమంగా అధ్యాపకుల బోధన, పరిశోధనా కార్యకలాపాలలో ఎంత మేరకు జ్ఞానాన్ని పొందుతారనే దానిపై ఆధారపడి ఉంటుందని ప్రొఫెసర్ గౌతమరావు అన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు సూచించారు.గీతం మూడు ప్రాంగణాలలో సాంఘిక శాస్త్ర సమస్యలను పరిష్కరించడానికి సంయుక్త సహకార ప్రయత్నాల అవసరాన్ని జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.సన్నీ జోష్, ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రస్తుత విద్యా ధోరణులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవడంపె దృష్టి పెట్టాలని ఆయన అధ్యాపకులను కోరారు. రానున్న రెండు మూడేళ్లలో అత్యుత్తను పరిశోధనా పత్రాలను ప్రచురించడంతో పాటు పరిశోధన కోసం పెద్ద మొత్తంలో నిధులను పొందే లక్ష్యంతో పరిశోధనా ఎజెండాను అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ మూడు రోజుల ఎఫ్ డీ పీకి బిట్స్ హైదరాబాద్ లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ. భీమేశ్వరెడ్డి ప్రధాన వక్తగా వ్యవహరించనున్నారు. ఎకనామెట్రిక్స్ లో ఆర్ యొక్క వినియోగం ద్వారా ఈ ఎఫ్ డీ లో పాల్గొనేవారికి మార్గనిర్దేశనం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని జీఎస్ఏహెచ్ఎస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నెల్సన్ మండేలా షణ్ముగం సమన్వయం చేశారు. శుక్రవారం వరకు ఈ కార్యక్రమం కొనసాగనున్నది.

# గణేష్ నిమజ్జనోత్సవంలో ఉత్సాహం నింపిన పద్మ

## – మహిళలు నిర్వాహకులతో కలిసి నృత్యం చేసిన పద్మదేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ : అట్టహాసంగా కొనసాగిన గణేష్ నిమజ్జనోత్సవం లో పాల్గొని నృత్యాలు చేస్తూ మహిళలు యువకుల్లో ఉత్సాహం నింపారు మాజీ ఎమ్మెల్యే పద్మ ఉదయం నుంచి మెదక్ జిల్లా కేంద్రంలోని వివిధ గణేష్ మండపాల వద్దకు వెళ్లి పూజలు చేస్తూ మహిళలతో కలిసి నృత్యాలు చేశారు కొన్ని ప్రాంతాలలో ఏర్పాటుచేసిన సాంప్రదాయమైన బ్యాండ్ మేళాలలో పాల్గొని బ్యాండ్ వాయించి యువకులను ఉర్రూతలూగించారు యువకులు స్థానిక నేతలు పద్మ దేవేందర్ రెడ్డి తో కలిసి ముత్యాలతో ఉర్దలు గారు డాన్సులు శోభాయాత్రలు నిర్వహించడం సంస్కృతికి ప్రత్యేకలుగా నిలిచాయి ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నాను అన్నారు భగవంతుని ఆశీస్సులతో పంటలు సమృద్ధిగా పండి రైతులంతా సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు మెదక్ మండలం కోమటూరు చెరువు వద్ద నిర్వహిస్తున్న నిమజ్జన కార్యక్రమాల వద్దకు వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు యువకులు చిన్నారులు చెరువు వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఆమె వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్ కౌన్సిలర్లు కిషోర్ రాజు లింగారెడ్డి ప్రభు రెడ్డి మోతి కిషన్ జుబేర్ అహ్మద్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# నాణ్యమైన పోషకాహారం, క్రమశిక్షణ ఉత్తమ విద్యా బోధనకు అంగన్వాడి సెంటర్స్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : క్షేత్రస్థాయిలో పాపన్నపేట మండలం ఎంకేపల్లి గ్రామంలో పాఠశాల, అంగన్వాడి సెంటర్ పరిశీలించి సంతృప్తి చెందిన కలెక్టర్. నాన్యమైన పోషకాహారం ఉత్తమ విద్యా బోధన క్రమశిక్షణకు ప్రతిరూపాలు మెదక్ జిల్లా అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తాయనిజిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తెలిపారు.బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఎంకేపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ పరిశీలించిన అనంతరం గ్రామ పరిసరాలు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో ఉత్తమ విద్యా బోధన అందుతుందని అంగనవాడి పిల్లల సామర్థ్యాలు స్వయంగా పరిశీలించడం జరిగిందని ఉత్తమ విద్యాబోధన అందించిన అంగన్వాడి టీచర్ ను, ఆయాను సన్మానించి అభినందించడం జరిగిందని చెప్పారు.,అంగన్‌వాడీలో చదువుకునే పిల్లలకు అత్యుత్తమ బోధనతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తూ. ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాలు మెరుగుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.అనంతరం గ్రామంలో పరిటిస్తూ గ్రామాల సచ్చతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని . పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యత ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో ప్రతీ సోమవారం ప్రజావాణి కార్య క్రమాన్ని నిర్వహించనున్నట్లు తహశీల్దార్ గ్రేస్బాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని రకాల భూ సమస్యలను తహశీల్దార్ కార్యాలయంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

# మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పటాన్ చెరు మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 35 వేల మంది లబ్ధిదారులకు సబ్సిడీ అందించడం జరుగుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, ప్రత్యేక అధికారి దేవూజ, ఎమ్మార్వో రంగారావు, ఎంపీడీవో యాదగిరి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.



మహాలక్ష్మితో మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు

# షరతులు లేకుండా రుణ మాఫీ చేయాలి

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి

- మోసం చేసిన కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదు.
- తహశీల్దార్ కు మెమొరాండం అందజేత.
- ఇచ్చిన హామీలను అమలు చేయాలి.
- తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేసిన రైతులు.





మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% వెంటనే రెండు లక్షల రుణ మాఫీ చేయాలని నిరసిస్తూ బుధవారం రోజున మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల%శీ%దరికి వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు . ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు. రేవంత్ రెడ్డి కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల ప్రకారమే అడుగుతున్నామని అన్నారు . ముఖ్యమంత్రి ఇలా మోసం చేస్తావని ఎప్పుడు అనుకోలేదని అన్నారు. రుణమాఫీ చేయనిచో పెద్ద ఎత్తున రైతులు రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణ పాఠం తప్పదని అన్నారు.అనంతరం తహశీల్దార్ కు మెమొరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో చార్వాక కుమార్, వల్లాల సత్యనారాయణ, బాల్ రాజు, గొట్టం బైరయ్య, దార మల్లయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

దుబ్బాక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : బాలికల, మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, షీ టీమ్స్ నిర్వహణ వంటి అంశాలపై బుధవారం రోజున మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో బాలికలకు దుబ్బాక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అనేక నూతన చట్టాలు తీసుకువచ్చిందన్నారు. ప్రతి విద్యార్థిని ఫోక్సో చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. చదువుకునే పాఠశాలలో గాని ఇతర ప్రదేశాల్లో కానీ విద్యార్థినిలు వేధింపులకు గురి అయితే తక్షణమే పాఠశాల సిబ్బందికి, షీ టీమ్స్ కి తెలియజేయాలన్నారు. లైంగిక వేధింపుల నివారణకు పిల్లల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులకు ఉందన్నారు.ప్రస్తుతం శాస్త్ర సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న నేటి తరుణంలో స్మార్ట్ ఫోన్స్ ద్వారా కొంతమంది సైబర్ నేరాల బారినపడి పెద్ద మొత్తంలో నగదు కోల్పోతున్నారని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత సామాజిక మాధ్యమాల ద్వారా ఆన్లైన్ ఆటలు, బెట్టింగ్లకు పాల్పడుతూ, అప్పుల పాలై తనువు చాలిస్తూ, కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై పరశురాం తో పాటు పాఠశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఖాళీల భర్తీకి రేగోడు మండలానికి మొదటి ప్రధాన్యత ఇస్తాం

– మెదక్ డిఈఓ రాధా కిషన్



రేగోడు సూర్య– మేజర్ న్యూస్: ఉపాధ్యాయుల ఖాళీల భర్తీకి రేగోడు మండలానికి మొదటి ప్రధాన్యత ఇస్తామని మెదక్ డీఈవో రాధా కిషన్ అన్నారు. బుధవారం రేగోడు లోని మోడల్ స్కూల్ కస్తూరిబా గాంధీ పాఠశాలలను డిఈఓ ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులు, పరిసరాలు పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం పోస్టుల సంఖ్య 4000 కాగా జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సంఖ్య3420 ఉందని, జిల్లాలో మొత్తం ఖాళీలు 580 ఉన్నాయని అన్నారు.రేగోడు మోడల్ స్కూల్ లో అవర్లీ బేస్డ్ ఉపాధ్యాయుల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని చాలా దరఖాస్తులు వచ్చాయని ఇంటర్వ్యూల ద్వారా రెండు రోజుల్లో సెలెక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు.మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ పరిశీలించరు.సంబంధిత శాఖ ఏఈ మాట్లాడడం జరిగిందని కొన్ని చిన్న చిన్న పనులు ఉన్నాయని దసరా వరకు అవి పూర్తి అవుతాయని పనులు పూర్తి కాగానే హాస్టల్ బిల్డింగ్ స్వాధీనం చేసుకొని హాస్టల్ కొనసాగిస్తామని డిఈఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ సుదర్శన మూర్తి, ఎంఈఓ బుచ్చ నాయక్ కేజీబీవీ ప్రత్యేక అధికారిని స్వయం ప్రభ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ, పి ఆర్టియు మండల అధ్యక్షులు అంజిబాబు, సిఆర్పి సంతోష్ కుమార్,ఆపరేటర్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం చేసిన కానిస్టేబుల్ రఘు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వర్గల్ మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన మహిళ బుధవారం రోజున సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో ఏ బీ పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రుల ద్వారా సమాచారం తెలుసుకున్న కుకునూరుపల్లి కానిస్టేబుల్ రఘు వెంటనే స్పందించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా బాధితురాలు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు ఎల్ఓసీ చెక్కుల అందజేత





మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దుబ్బాక మున్సిపాలిటీ ధర్మాజీపేట గ్రామానికి చెందిన చంద్రికకు ప్రభుత్వం నుంచి మంజూరైన ఒక లక్ష రూపాయల ఎల్వోసీ చెక్కును మరియు మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన మల్కాపురం విష్ణువర్ధన్ తండ్రి నర్సింలు కు డెబ్బై ఐదు వేల రూపాయల ఎల్ఓసి చెక్కును ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ సహకారంతో ,దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి, మిరుదొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దెల రాజేశం ,కాసుల బాద్ నరేష్ బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం రోజున చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ చూసి ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డి నవీన్ రెడ్డి, విజయ్ పాల్ రెడ్డి, చెన్నై భూపాల్ గౌడ్ మద్దెల సుదర్శన్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులను...

## సన్మానించిన మెదక్ జిల్లా విద్యాధికారి



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట లోని జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాలలో పెద్ద శంకరంపేట మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ఘనంగా సన్మానించారు.. మన మండల స్థాయి 11 మంది ఉత్తమ ఉపాధ్యాయులను బుధవారం డిఇఓ రాధా కిషన్ ఎంఈఓ బుచ్చా నాయకులు చేతుల మీదుగా శాలువాలతో మెమెంటులతో ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చా నాయక్.. నోడల్ అధికారి వెంకటేశం.. ప్రధానోపాధ్యాయులు విట్టల్ రాజేశ్వరరావు విజయకుమార్ ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు బి శ్రీనివాస్.. రామచంద్ర చారి మారుతి సంగమేశ్వర్ ప్రసన్న రవి నందయ్యగారి శ్రీనివాస్ సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు...

# సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే నిధులు మంజూరు

**• పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి • కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :డివైడర్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. సాగర్ రింగ్ రోడ్ నుంచి బొబ్బిలి దామోదర్ రెడ్డి గార్డెన్ సర్కిల్, సాగర్ రింగ్ రోడ్డు నుంచి టీకేఆర్ కాలేజ్ కమాన్ వరకు నిర్మిస్తున్న డివైడర్ నిర్మాణ పనులను కార్పొరేటర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటి 80 లక్షలతో డివైడర్ నిర్మాణ పనులను చేపడుతు న్నట్లు తెలిపారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా , ట్రాఫిక్ సమస్య రాకుండా పనులు చేపట్టాలన్నారు .సాగర్ రింగ్ రోడ్డు పై ఓవర్ కింద కోటి 80 లక్షలతో వివిధ క్రీడలకు సంబంధించిన పనులు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. సాగర్ రింగ్ రోడ్డు జంక్షన్ లలో కోటి 80 లక్షలతో షటిల్ కోర్ట్ ఓపెన్ జిమ్ నెట్ క్రికెట్ వాలీబాల్ ఆడుటకు మరియు ఉద్యానవనం నిర్మాణ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు అట్టి అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మల్లికార్జున గౌడ్ ,వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, బిక్కు నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ

**మంత్రిని ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన జేఏసీ చైర్మన్ జిలకర రవికుమార్**

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర సదస్సు పోస్టర్ ను క్రిస్టియన్ జేఏసీ నేతలతో కలిసి సచివాలయంలో ఆవిష్కరించారు. బుధవారం తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జిలకర రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.... అన్ని మతాలకు కాంగ్రెస్ పార్టీ సహకార అందిస్తుందని అన్నారు. పరమత సహనం చూపుతూ ప్రజలందరికీ ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని చెప్పారు. ఈనెల 29న బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర సదస్సుకు క్రిస్టియన్ సోదరీ, సోదరులు తరలిరావాలని కోరారు. తనను కూడా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీలకర్ర రవికుమార్ ఆహ్వానించడం సంతోషదాయకమని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు డాక్టర్ బి విద్యా కుమార్, బొట్టు మంచి సుధాకర్, సోమయ్య, గోలి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత కల్పించండి

**• ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి • ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే**



కాప్రా,మేజర్ న్యూస్..జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు తగిన కృృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,ఆర్యోగ భద్రత వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. త్వరలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహాత్ ఆలీ పాల్గొన్నారు.

## ఘనంగా సూర్య ప్రధాన కార్యాలయ గణనాధుని నిమజ్జనం



హైదరాబాద్, మేజర్‌న్యూస్:

సూర్య ప్రధాన కార్యాలయంలో గణపతి నవరాత్ర్యుత్సవాల్లో భాగంగా 9 రోజులు ఘనంగా పూజలందుకున్న గణనాధుడు. అనంతరం 9వ రోజు గణపతి మండపంలో అన్న సమారాధన ఘనంగా నిర్వహించారు. అన్న సమారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. నవరాత్రులు ముగిసిన అనంతరం గణనాధుని నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నవరాత్రులు గణనాధునికి ఇష్టమైన లడ్డు ప్రసాదం గణనాధునితో పాటు 9 రోజులు విశేష పూజలందుకొని ఎంతో ప్రాముఖ్యతను పొందిన లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో పర్వతనగర్‌కు చెందిన అల్లాపూర్ డివిజన్ బిసి సెల్ అధ్యక్షుడు నాయిని విష్ణు, వినోదిని (సూర్య కార్యాలయ సిబ్బంది) దంపతులు ఈ లడ్డును వేలం పాటలో రూ. 6,001 లకు ద క్కించుకున్నారు. గత సంవత్సరం వేలం పాటలో ఈ లడ్డును దక్కించుకున్న వీరే ఈ సంతవ్సరం కూడా దక్కించుకోవడం విశేషం. వేలం పాటలో దక్కించుకున్న లడ్డును నిర్వాహకులు దంపతులకు అందించగా బ్రాహ్మణులు వేద మంత్రాలతో ఆశీర్వదించి, స్వామివారి కృపా కటాక్షాలు ఉంటాయని, అష్ఠైశ్వర్యాలు సిద్ధించి స్వామివారి కృపకు పాత్రులవుతారని దంపతులను దీవించారు. అనంతరం గణనాధుడు నిమజ్జనానికి తరలి వెళ్లారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో సూర్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఆల్వాల్ సర్కిల్‌లోని పలు కాలనీలలో

## పగలే వెలుగుతున్న లైట్‌లు

**పట్టించుకోని అధికారులు**



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ లో పలు కాలనీ లలో 15 రోజులుగా పగలుకూడా లైట్లు వెలుగుతున్న పట్టించుకోవడం లేదని బంధం ఏరియా లోని రైల్ నగర్ కాలనీ కీ చెందిన అశోక్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయం లో ఆల్వాల్ జి. హెచ్. ఎమ్. సి., ఆప్ లో పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు.కాలనీ కూడళ్ళలో ఏర్పాటు చేసిన ఈ మాక్స్ లైట్లకు సంబంధించి టైమర్లు సరిగా పని చేయడం లేదని రీప్లేసెమెంట్ బృాఎందాన్ని సమోరాధించిగా ఎలాంటి స్పందన లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు పత్రికా ముఖంగా కోరారు.

### సికింద్రాబాద్ సంఘంలో

## శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ విశ్వకర్మ సంఘ భవనంలో విశ్వశాంతి కొరకై శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం అంగరంగ వైభవంగా కమిటీ సభ్యులు నిర్వహించారు సుమారు 1000 మంది భక్తులు ఈ యొక్క పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది లడ్డు భోజనం తీర ప్రసాదాలతో భక్తుల స్వామి వారి ఆశీస్సులు పొందినారు లడ్డు వేలం పాటలో ఐల సంతోష్ చారి 36 వేలకు పాట పాడి దక్కించుకోవడం జరిగినది . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హై కోర్ట్ అడ్వకేట్ పొలాస గిరి కృాఎష్ణ, బుద్ధారం సుధాకర్ చారి, రాష్ట్ర నాయకులు లాలకోట వెంకటాచారి, వేములవాడ మదన్ మోహన్, దుబ్బాక కృాష్ణరావు, మిగతా రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమ నిర్వహ ణలో అధ్యక్షుడు గోపాలపురం ప్రకాష్ ప్రధాన కార్యదర్శి గిరిమాపురం భాస్కరా చారి కోశాధికారి బోనాల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు చక్రపాణి భవన శాఖ చైర్మన్ కార్వాన్ వీరాంజనేయులు, వీరాచారి, సల్లూరు లక్ష్మీనారాయణ, శివకుమార్, సంపత్ రాజ్, జగదీష్ మిగతా కార్యవర్గ సభ్యులు పాలు పంచుకోవడం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః శ్రీఓంకార్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి మండపంవద్దగల లడ్డుకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో లడ్డుకు లక్ష ఐదు వేల రూపాయలకు చాపలగల్లికి చెందిన వ్యాపారవేత్త ఆకాశ్ ఠాకూర్,త్రిశిన్ సింగ్ లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత కె. వెంకటేష్ ప్రత్యేకంగా వినాయకుడి లడ్డును వేలం పాటలో లడ్డును కైవసం చేసుకున్న వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి చైర్మన్ కె. సంజీవ,అధ్యక్షులు పంకజ్ షిండే తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మట్టి వినాయకుడి నిమజ్జన శోభయాత్ర

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన మట్టి గణేశుడికి, శ్రీవీరభద్రేశ్వర మందిరంలో ప్రతిష్టించిన గణనాథుడికి పదకొండు రోజుల నుండి భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమాలు నిర్వహించి మంగళవారం నాడు భక్తిపాటలకు భజన చేసుకుంటూ చిరుతాల రామాయణం పాటలకు హుషారుగా చిందులు వేస్తూ ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై పురవిధులగుండా ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేయడం జరిగింది, అంతకుముందు నిర్వహించిన ప్రసాదాల వేలంలో హనుమాన్ మందిర్ మట్టి వినాయకుడి వద్ద నడిమీదొడ్డి రాజు,రాయికోడ్ ,సలావుద్దీన్ చెర్ల రాయిపల్లి వాస్తవ్యులు పెద్దలడ్డును 77,777/-(డెభై ఏడు వేల ఏడు వందల డెభై ఏడు రూపాయలకు, చిన్నలడ్డును మోహన్ జైశ్రీరామ్ టెక్స్ టైల్స్ 26,000/-ఇరవై ఆరు వేలు రూపాయలకు దక్కించుకున్నారు,పెద్దలడ్డును దక్కించుకున్న నడిమీదొడ్డి రాజు,సలావుద్దీన్ ఆ లడ్డును అక్కడిక్కడే భక్తులందరికి పంచిపెట్టారు,ఈ సందర్భంగా ప్రసాదాలు వేలం పాటలో



దక్కించుకున్నవారికి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువలతో సన్మానించి ప్రసాదాలతో పాటు భగవద్గీతను అందించడం జరిగింది, అలాగే శ్రీవీరభద్రేశ్వర గణేశుడి వద్ద పెద్దలడ్డు 51,000 రూపాయలకు రాజు గౌడ్,చిన్నలడ్డును గండ్ల గణేష్ 20,000 రూపాయలకు దక్కించుకున్నారు

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- **ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల నాయకులు అధికారులతో సమావేశం.**
- **19 న అన్ని మండలాలలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం.**
- **విఐపి లు, వీవీఐపీల ఓట్లు మిస్సింగ్ కాకుండా చూడాలి.**
- **650 ఓట్లు పైబడిన వార్డులలో రెండో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలి.**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి బీ రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. జిల్లాలోని రెవెన్యూ డివిజన్ అధికారులు పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టరేట్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఓటర్ జాబితా ప్రచురణ పద్ధతి అంశాలపై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 646 గ్రామపంచాయతీలో 5720 వార్డులు ఉన్నట్లు తెలిపారు మొత్తం ఓటర్లు 8,36, 370 మంది ఓటర్లు ఉన్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పన లో ఒక కుటుంబానికి సంబంధించిన అన్ని ఓట్లు ఒకే వార్డులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఆయా గ్రామపంచాయతీ పరిధిలోని విఐపి లు, వీవీఐపీల పేర్లు జాబితాలో మిస్ కాకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు ఇటీవల ప్రచురించిన ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈనెల 14 నుండి 21 వరకు సంబంధిత ఎంపీడీవోలకు ఫిర్యాదు చేయాలని సూచించారు ఎంపీడీవోల వద్ద పరిష్కారం కాకుంటే జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం లో అభ్యంతరాలు తెలపాలన్నారు ఇట్టి అభ్యంతరాలను జిల్లా పంచాయతీ అధికారి ఈ నెల 26వ తేదీలోగా పరిష్కరించనున్నట్లు తెలిపారు.



జిల్లాలో ఇటీవల ప్రచురించిన ఓటరు జాబితా ప్రచురణ అభ్యంతరాల స్వీకరణ పై అన్ని గ్రామాలలో దండోరా ద్వారా ప్రచారం చేయాలని తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు అధికారులు కృషి చేయాలన్నారు. ఏదైనా వార్డులలో 650 మంది ఓటర్ల కంటే ఎక్కువ సంఖ్యలో ఓటర్లు ఉంటే రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు ఈనెల 19న మండల స్థాయిలో జరిగే రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయా మండలాల కు చెందిన రాజకీయ పార్టీల నాయకులు అందరూ పాల్గొనేలా అభ్యంతరాలు స్వీకరించేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి .సాయి బాబా. వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# విశేషంగా ఆకట్టుకుంటున్న ఐడిఏ కాలనీ గణపతి

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామికవాడలోని ఐడిఏ కాలనీలో కులమతాలకు అతీతంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. స్థానిక కాంగ్రెస్ యువజన నాయకుడు అబ్దుల్ బషీర్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రథంపై ఆసీనుడైన మహా బొజ్జ గణపతి, విల్లు ఎక్కువ పెట్టిన శ్రీరామచంద్రుడి మూర్తులు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రతిరోజు బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అబ్దుల్ బషీర్ మహా అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో స్థానిక నాయకులు పీసీసీ కమిటీ మెంబర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ టౌన్ అధ్యక్షులు పి. జయపాల్ రెడ్డి, కౌన్సిలర్ పి.సంతోషా లక్ష్మారెడ్డి,రాష్ట్ర కార్మిక నాయకుడు వి. వరప్రసాద్ రెడ్డి, నాయకులు రాజగోపాల్, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని



దర్శించుకున్నారు. ముఖ్యఅతిథిలు గా విచ్చేసిన కాంగ్రెస్ నాయకులకు శాలువతో ఘనంగా సన్మానించారు. బొల్లారంలోనే ఈ గణపతి అత్యంత ఆకర్షనీయంగా మారింది. కార్యక్రమంలో శ్రీశ్రీ శ్రీ ఐ డి ఏ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బషీర్, వై. బాలయ్య, కృష్ణ గౌడ్, ఉపేందర్, హరికృష్ణ, రాజు, త్రినాథ్, ,చింటూ, అజయ్,శ్రీను, సైదులు, నాని, ప్రవీణ్, చరణ్, ,శివ, స్థానిక నాయకులు కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభ చాటాలి

## జిల్లా విద్యాధికారి రాధాకిషన్



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : విద్యార్థులు మండల స్థాయి నుంచి క్రీడల్లో రాణిస్తూ అంతర్జాతీయ స్థాయికి వెళ్లేలా వారి ప్రతిభ చాటాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. బుధవారం పెద్దశంకరంపేట మండల కేంద్రంలో ఎసీఎఫ్ మండల స్థాయి క్రీడాపోటీలను ఆయన ప్రారంభిం చి మాట్లాడారు. క్రీడలతోనే విద్యార్థులు మానసిక ఉల్లాసంబీ శారీరక దారుఢ్యం, క్రీడాస్ఫూర్తి, ఒత్తిడి జయించే శక్తి అలవడతాయని అన్నారు. మన జనాభాకు తగ్గట్లు మనం క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా మంచి గుర్తింపు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కూడా పొందవచ్చని ఆ దేశ విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ఈ మూడో శనివారం నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాల, కేజీబీవీ, ఆదర్శ, గురుకులాల్లో వందశాతం విద్యార్థుల హాజరు ఉండేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఇందులో నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సుదర్శనమూర్తి, ఇంఛార్జి ఎంఈఓ బుచ్చానాయక్, నోడల్ అధికారి వెంకటేశం, హెచ్ఎంలు విఠల్, రాజేశ్వర్, విజయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో రక్షిత మంచినీటి సౌకర్యం

## నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించడం మాజీ సర్పంచ్



పటాన్ చెరు మేజర్ న్యూస్. : పటాన్ చెరు మండలం భాను గ్రామపంచాయతీ లోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు రక్షిత మంచినీటి సౌకర్యాన్ని దాత అంబరి భాస్కర్ ఏర్పాటు చేశారు. బుధవారం నాడు పాఠశాలలోని నీటి శుద్ధి కేంద్రాన్ని మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు కీర్తిశేషులు అంబరి రాములు జ్ఞాపకార్థం అంబరి భాస్కర్ విద్యార్థులకు రక్షిత మంచినీటి సౌకర్యాన్ని కల్పించడం చాలా సంతోషంగా ఉంది అని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని ఆయన అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ తమ విద్యార్థుల ఆరోగ్య దృష్టిలో పెట్టుకొని. తమ పాఠశాలకు రక్షిత మంచినీటి సౌకర్యాన్ని అంబరి శంకరకు ధన్యవాదాలు తెలిపారు. దాత అంబరీ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు ఆరోగ్యంగా ఉండాలని కలుషితమైన నీరు తాగి అనారోగ్యం పాలు కావద్దని తనకు తోచిన చిన్న సహాయాన్ని పాఠశాలకు అందించడం జరిగిందని. ఇక్కడ జిల్లా పరిషత్ విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించి మండలంలోని ప్రథమ స్థానంలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్. మాజీ ఎంపిటిసి యాదగిరి మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఇతర ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

